క్లుప్తంగా

టీపీసీసీ అధికార ప్రతినిధి బాలకృష్ణకు సన్మానం



బాలకృష్ణను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి

మెదక్‌జోన్ : టీపీసీసీ అధికార ప్రతినిధిగా నియమితులైన మ్యాడమ్ బాలకృష్ణను గురువారం పార్టీ నేతలు సన్మానించారు. మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, పీసీసీ ప్రతినిధి సుప్రభాత్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హఫీజ్, రమేష్ రెడ్డి, మాజీ పీఏసీఎస్ డైరెక్టర్ ఆవుల గోపాల్ రెడ్డి, చిన్నశంకరంపేట, ఎంపీపీ ఉపాధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, ఎంపీటీసీలు సన్మానించారు.

'డిజిటల్'తో సమయం ఆదా

నిజాంపేట(మెదక్): డిజిటల్ లావాదేవీలతో సమయం ఆదా అవుతుందని ఏపీఎం వెంకటస్వామి అన్నారు. మండల పరిధిలోని బచ్చురాజ్‌పల్లిలో గురువారం స్వయం సహాయక సంఘాల సభ్యులకు, గ్రామీణులకు డిజిటల్ పద్ధతిలో లావాదేవిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు స్వప్న, కార్యదర్శి సుమలత, ఏపీజీవీబీ మేనేజర్ మురళీ కృష్ణ, సర్పంచ్ నర్సమ్మ, పంచాయతీ కార్యదర్శి యాదలక్ష్మి పాల్గొన్నారు.

డిజిటల్ పేమెంట్స్ చేయాలి

కౌడిపల్లి(నర్సాపూర్): డ్వాక్రా మహిళలు పారదర్శకత, భద్రత కోసం డిజిటల్ పేమెంట్‌లు చేయాలని ఎస్‌బీఐ మేనేజర్ లక్ష్మీకాంత్‌రెడ్డి తెలిపారు. గురువారం ఐకేపీ కార్యాలయంలో డ్వాక్రా మహిళలకు డిజిటల్ పేమెంట్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. నాగ్సాన్‌పల్లిలో.. మండలంలోని నాగ్సాన్‌పల్లిలో డీసీసీబీ ఫీల్డ్‌ఆఫీసర్లు శ్రీమాన్, నరేష్ డ్వాక్రా మహిళలకు డిజిటల్ పేమెంట్‌పై అవగాహన కల్పించారు.

ఎస్‌బీఐ చేయూత

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధి మగ్దుంపూర్‌లో ఉన్న బేతని అనాథ ఆశ్రమానికి ఎస్‌బీఐ సిబ్బంది చేయూతనందించారు. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా సిబ్బంది రూ. 45 వేల విలువ గల కిరాణా వస్తువులను గురువారం అందజేశారు. సిబ్బందికి ఆశ్రమ నిర్వాహకుడు సజీమ్‌వర్గీస్ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రైవేట్ ఫీజుల దోపిడీ అరికట్టాలి

నిజాంపేట(మెదక్): ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జగన్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని పలు ప్రైవేటు పాఠశాలలు అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ పేద విద్యార్థులకు విద్యా హక్కు చట్టం ప్రకారం 25% ఉచితంగా విద్య అందించాల్సి ఉందని, అలాగే యాజమాన్యాలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయన్నారు. ఈనెల 26న హలో విద్యార్థి చలో కలెక్టరేట్ ముట్టడి చేపడుతున్నామన్నారు. ఆయన వెంట జిల్లా కమిటీ సభ్యుడు నవీన్, నాయకులు రాకేష్, వేణు ఉన్నారు.

ఎంఈఓకు వినతి..

మెదక్ కలెక్టరేట్: జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడిందని, దీంతో ఆ పాఠశాలలు విద్యా వ్యాపారం చేస్తున్నాయని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జగన్ పేర్కొన్నారు. గురువారం ఎంఈఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి అజయ్, రాజు పాల్గొన్నారు.

బగలాముఖీ ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు

శివ్వంపేట(నర్సాపూర్): మండలకేంద్రంలో ఉన్న బగలాముఖీ ఆలయ అభివృద్ధి కోసం ఎమ్మెల్సీ యాదవరెడ్డి రూ.10 లక్షలు మంజూరు చేశారు. ఆలయం అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి దృష్టికి ట్రస్టు సభ్యులు తీసుకెళ్లగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి ద్వారా 10 లక్షల నిధులు మంజూరు చేయించినట్లు బగలాముఖీ ఉపాసకులు, వేద పండితులు వెంకటేశ్వరశర్మ తెలిపారు. నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, ట్రస్టు సభ్యులు జిన్నారం పెద్దగొని శివకుమార్‌గౌడ్, జెడ్పీటీసీ పబ్బ మహేష్‌గుప్తా, సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్‌కు వెంకటేశ్వర శర్మ కృతజ్ఞతలు తెలిపారు.

వైకుంఠ రథం బహూకరణ



కొల్చారం(నర్సాపూర్): మండలంలోని రంగంపేట గ్రామపంచాయతీకి గ్రామ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఎంపీపీ, జెడ్పీటీసీ మంజుల, మేఘమాల, సర్పంచ్ చేతులమీదుగా వైకుంఠ రథం బహూకరించారు. ఈ రథం నిర్మాణం కోసం రూ.2.15 లక్షలు ఖర్చయినట్లు ఆర్యవైశ్య సంఘం సభ్యులు తెలిపారు.

త్యాగధనుల కృషే తెలంగాణ

ఎమ్మెల్యేలు మదన్‌రెడ్డి, పద్మాదేవేందర్‌రెడ్డి



పర్కిబండలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేస్తున్న ఎమ్మెల్యేలు మదన్‌రెడ్డి, పద్మాదేవేందర్‌రెడ్డి

మనోహరాబాద్(తూప్రాన్): ఎంతో మంది త్యాగఫలం, కేసీఆర్ పోరాటంతోనే తెలంగాణ సాధ్యమైందని నర్సాపూర్, మెదక్ ఎమ్మెల్యేలు మదన్‌రెడ్డి, పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలం పర్కిబండలో గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ పూల అర్జున్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్మించిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షతోనే అమరుల త్యాగాలకు ఫలితం దక్కిందన్నారు. 14 సంవత్సరాలు పోరాడి సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణ చేయడానికి ఎన్నో సంక్షేమ పథకాలు, 24 కరెంట్, ఇంటింటికీ తాగునీరు రైతుబంధు, బీమా ఇలా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి ప్రజల అభిమానాన్ని చూరగొన్నాడన్నారు. అమరుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున అందించి వారి కుటుంబాలకు అండగా ఉంటామని హామీనిచ్చినట్లు తెలిపారు. అనంతరం మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు.



చిలప్‌చెడ్‌లో నివాళులర్పిస్తున్న అధికారులు, నాయకులు



తూప్రాన్: మనోహరాబాద్‌లో



టేక్మాల్‌లో..



మెదక్ మున్సిపాలిటీలో..



రామయంపేట్‌లో..



నిజాంపేట(మెదక్)లో..



అల్లాదుర్గం ఎంపీపీ సర్వసభ్య సమావేశంలో..



శివ్వంపేటలో..



కౌడిపల్లిలో ఎంపీడీఓ కార్యాలయంలో

కాంగ్రెస్ శ్రేణుల నిరసన



నర్సాపూర్‌లో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నర్సాపూర్ : 'దశాబ్ది దగా'ను కాంగ్రెస్ పిలుపునివ్వగా.. పార్టీ నాయకులు గురువారం నర్సాపూర్ చౌరస్తాలో మానవహారం ఏర్పాటు చేసి రాస్తారోకో చేశారు. అనంతరం పది తలల సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ పీసీసీ ప్రతినిధులు ఆవులరాజిరెడ్డి, ఆంజనేయులుగౌడ్‌లు మాట్లాడుతూ, తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ప్రభుత్వ నిధులతో చేపడుతూ బీఆర్ఎస్ ప్రచారం చేసుకుంటుందని ఆరోపించారు. తొలుత ఆర్డీఓ ఆఫీసుకు చేరుకుని అక్కడ ధర్నా చేసి, అనంతరం ఆర్డీఓ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అధ్యక్షురాలు జ్యోతి, పార్టీ నాయకులు రవీందర్‌రెడ్డి, మల్లేష్, ఆయా మండల శాఖల అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.

గజ్వేల్‌కు తరలిన నేతలు

తూప్రాన్: గజ్వేల్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన దశాబ్ది దగా నిరసన కార్యక్రమానికి మండలంలోని కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. గజ్వేల్‌లో మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రవీందర్ గుప్తా, మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా ర్యాలీ, కేసు నమోదు

మెదక్ మున్సిపాలిటీ: అనుమతులు లేకుండా పట్టణంలో కాంగ్రెస్ నాయకులు గురువారం ర్యాలీ నిర్వహించి, సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేయగా, వారిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ వెంకటేశ్ తెలిపారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి, నాయకులపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

డిజిటల్ బోధనతో సత్ఫలితాలు



డిజిటల్ తరగతులను ప్రారంభిస్తున్న హెచ్ఎం

కొల్చారం(నర్సాపూర్): డిజిటల్ బోధనతో సత్ఫలితాలు వస్తాయని హెచ్ఎం ఖాజావలి అన్నారు. మండలంలో ఉన్న రంగంపేట ఉన్నత పాఠశాలలో గురువారం మన ఊరు- మనబడిలో భాగంగా డిజిటల్ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మన ఊరు- మన బడిలో భాగంగా పాఠశాలలో అవసరమైన మౌలిక వసతుల ఏర్పాట్లు చేపడుతున్నామని వివరించారు. ప్రస్తుతం పదో తరగతి విద్యార్థులకు డిజిటల్ తరగతులు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. బోధనకు అవసరమైన పరికరాల విషయమై ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అటల్ టింకరింగ్ ల్యాబ్ అందుబాటులో ఉన్నప్పటికీ శిక్షకులు లేక ఇబ్బందిగా ఉందన్నారు.

ఇంటింటికీ బీజేపీ షురూ



నర్సాపూర్ రూరల్‌లో .. నాయకులు, కార్యకర్తలు

కేంద్ర పథకాలపై కరపత్రాల పంపిణీ

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలం చండూర్‌లో మోడీ సుపరిపాలన, అంత్యోదయ, హెల్త్‌కేర్, పీఎం కిసాన్, రైతు సంక్షేమానికి భరోసా, క్రెడిట్ కార్డు, ఆయుష్మాన్ భారత్, తదితర పథకాలపై ప్రజలకు కరపత్రాలను అందించి బీజేపీ నర్సాపూర్ నియోజకవర్గ కన్వీనర్ వాల్దాస్ మల్లేశ్‌గౌడ్ అవగాహన కల్పించారు.

పెద్దశంకరంపేట(మెదక్): ఇంటింటికీ ప్రచార కార్యక్రమాన్ని బీజేపీ మండల అధ్యక్షుడు కోణం విఠల్ అధ్వర్యంలో నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణాతోపాటు కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు బుగుడాల క్రిష్ణ, బాబు రాథోడ్, వెంకట్, మన్నె క్రిష్ణ, శ్రీనివాస్‌గౌడ్ తదితరులున్నారు.

రామాయంపేట(మెదక్): మండలంలోని కోనాపురంలో ఇంటింటికీ బీజేపీలో భాగంగా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నందు జనార్దన్ రెడ్డి గురువారం పర్యటించారు. ప్రధాని మోడీ తొమ్మిదేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు.

పాతూరులో..

మెదక్‌జోన్: పాతూర్‌లో బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు తాళ్లపల్లి రాజశేఖర్ 'ఇంటింటికీ బీజేపీ'ని నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాబోవు ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఆయనతో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నర్సాపూర్‌లో..

నర్సాపూర్: మున్సిపల్ చైర్మన్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళీయాదవ్ గురువారం పలువురు నాయకులతో కలిసి పట్టణంలో ఇంటింటికి బీజేపీలో భాగంగా పీఎం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఆయన వెంట పలువురు పార్టీ నాయకులు రమేష్‌గౌడ్, రాజేందర్, శ్రీనివాస్, చంద్రయ్య, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్ రూరల్‌లో..

నర్సాపూర్ రూరల్: మండలంలోని సీతారాంపూర్, పెద్ద చింతకుంటల్లో బీజేపీ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటికీ బీజేపీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి మాధవి, మండల ప్రధాన కార్యదర్శి నాగేష్ గౌడ్, బూత్ అధ్యక్షులు మల్లేష్ శక్తి కేంద్రం ఇన్‌చార్జి శ్రీకాంత్ పాల్గొన్నారు.

చిన్నశంకరంపేటలో..

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని సూరారంలో బీజేపీ ప్రభుత్వ పథకాలు, తెలంగాణకు అందించిన నిధుల వివరాల కరపత్రాలను బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు జనగామ మల్లారెడ్డి ఇంటింటికీ పంచారు. ప్రతి ఇంటికీ వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగరాజు, శ్రీనివాస్, అనిల్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కౌడిపల్లిలో..

కౌడిపల్లి (నర్సాపూర్): కౌడిపల్లిలో మహాజన్ సంపర్క్ అభియాన్ ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో పార్టీ అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేశ్‌గౌడ్ హాజరై కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామస్తులకు వివరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజేందర్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి అశోక్, నాయకులు రాజు, నగేష్‌గౌడ్ పాల్గొన్నారు.

పాపన్నపేటలో..

పాపన్నపేట(మెదక్): మండలంలోని కొత్తపల్లిలో మహాజన సంపర్క్ పరివార్ కార్యక్రమంలో భాగంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కరణం పరణీత గురువారం ఇంటింటికీ బీజేపీ నిర్వహించారు.

కాంగ్రెస్ మండల మైనార్టీ అధ్యక్షుడిగా మస్తాన్



నర్సారెడ్డి నుంచి నియమాక పత్రాన్ని అందుకుంటున్న మస్తాన్

మనోహరాబాద్(తూప్రాన్): కాంగ్రెస్ మండల మైనార్టీ నూతన అధ్యక్షుడిగా ముప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎండీ మస్తాన్ గురువారం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మస్తాన్ మాట్లాడుతూ తనపై నమ్మకముంచి మండల మైనార్టీ అధ్యక్షుడిగా నియమించినందుకు సిద్దిపేట్ డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, సిద్దిపేట్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు

'నవోదయ'కు ఇద్దరు విద్యార్థుల ఎంపిక



అంకిత్



స్వరీత్

చేగుంట(తూప్రాన్): మండలం నుంచి ఇద్దరు విద్యార్థులు నవోదయ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించారు. వల్లభాపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థి కాట్రోత్ అంకిత్, చేగుంట గీత పాఠశాల విద్యార్థి బండి స్వరీత్.. వర్గల్ నవోదయ విద్యాలయంలో 6వ తరగతిలో చదివేందుకు అర్హత సాధించారు.

బస్ పాస్ కౌంటర్ ప్రారంభం

తూప్రాన్: పట్టణంలోని ఆర్టీసీ బస్ స్టాండ్‌లో గురువారం బస్ పాస్ కౌంటర్‌ను ప్రారంభించినట్లు గజ్వేల్-ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డీపో మేనేజర్ సురేఖ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు, దివ్యాంగులు, ఉద్యోగులు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఆ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి



నర్సాపూర్‌లోని ఓ ప్రైవేటు పాఠశాలలో విక్రయిస్తున్న పుస్తకాల వద్ద ఏబీవీపీ నాయకులు

నర్సాపూర్: ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ టౌన్ సెక్రటరీ రాహుల్‌గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని పలు ప్రైవేటు పాఠశాలలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణంలోని పలు ప్రైవేటు పాఠశాలల్లో యజమాన్యాలు ఇష్టం వచ్చినట్లుగా ధరలు నిర్ణయించి పుస్తకాలు, డ్రెస్సులు విక్రయించడాన్ని గుర్తించామన్నారు. ఈ రకంగా విద్యార్థుల తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్నాయని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా పుస్తకాలు, డ్రెస్సులు అమ్ముతున్న పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని, కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆయన వెంట నాయకులు అక్షయ్, రంజిత్ తదితరులు ఉన్నారు.

వెల్దుర్తి కుడిచెరువుకు మరమ్మతు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ స్వరూప

వెల్దుర్తి (తూప్రాన్): వానాకాలం వస్తున్నా వెల్దుర్తి కుడి చెరువు మరమ్మతు చేపట్టక పోవడంపై ఇరిగేషన్ అధికారులపై ఎంపీటీసీ మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ, తూము గండి మరమ్మతు చేయని చెరువులో వర్షం నీరు నిలువ ఉండకుండా పోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా సమస్యలపై చర్చించిన అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పాటుపడుతుందని తెలిపారు.

ప్రజాప్రతినిధులే విద్యుత్‌ను అక్రమంగా వాడుతున్నారు

ట్రాన్స్‌కో ఏఈ స్వామి

రామాయంపేట(మెదక్): నార్సింగి మండలంలో కొందరు ప్రజా ప్రతినిధులు అక్రమంగా విద్యుత్ వాడుకుంటున్నారని విద్యుత్‌శాఖ ఏఈ స్వామి పేర్కొన్నారు. గురువారం ఎంపీపీ అధ్యక్షురాలు చిందం సబిత ఆధ్వర్యంలో జరిగిన నార్సింగి మండల సర్వసభ్య సమావేశంలో ఏఈ మాట్లాడుతూ, ఇకనైనా వారు పద్ధతి మార్చుకోవాలని సూచించారు. కరెంటు వైర్లు ప్రమాదకరంగా కిందికి వేలాడుతున్నా అధికారులు ఎంతమాత్రం పట్టించుకోవడంలేదని నర్సంపల్లి, జప్తిశివునూర్, సర్పంచ్‌లు భారతమ్మ, షరీఫ్, ఎంపీపీ ఉపాధ్యక్షురాలు సుజాత, ఎంపీటీసీ సత్యనారాయణ ఆరోపించారు. భీంరావుపల్లిలో కూడా వైర్లు కిందికి వేలాడుతున్నాయని ఎంపీపీ సబిత పేర్కొన్నారు. ఈవైర్లను సరిచేస్తామని ఏఈ హామీఇచ్చారు. కొత్త రేషన్ కార్డులకోసం మండల వ్యాప్తంగా 1575 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ సత్యనారాయణ పేర్కొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు



రామాయంపేట(మెదక్): నార్సింగి మండలంలో పలు అభివృద్ధి పనులకుగాను నిధులు మంజూరు చేసినట్లు నార్సింగి జెడ్పీటీసీ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఆయన గురువారం నార్సింగి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. నిధుల మంజూరుకు సహకరించిన మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

◆ డైరెక్టర్‌కు సన్మానం

నర్సాపూర్: ఉమ్మడి మెదక్ జిల్లా పశు గణాభివృద్ధి శాఖ డైరెక్టర్‌గా రెండోసారి నియమితులైన నర్సాపూర్‌కు చెందిన శ్రీశైలంయాదవ్‌ను పలువురు కాంగ్రెస్ నాయకులు గురువారం సన్మానించారు. తెలంగాణ పీసీసీ ప్రధానకార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, ఇతర నాయకులు ఆంజనేయులుగౌడ్, ఎంపీపీ అధ్యక్షురాలు జ్యోతి తదితరులు ఆయనను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

◆ విద్యార్థికి సన్మానం



నర్సాపూర్: జేఈఈ మెయిన్స్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సన్మానించినట్లు గిరిజన బాలుర గురుకుల కాలేజీ ప్రిన్సిపాల్ భిక్షమయ్య చెప్పారు. గురువారం పలువురు విద్యార్థులను సన్మానించారు. జేఈఈ మెయిన్స్‌లో 75వ ర్యాంకు సాధించిన వేణును సన్మానించి అభినందించారు.కార్యక్రమంలో లెక్చరర్లు ఉన్నారు.

◆ పాఠశాలను పరిశీలించిన నోడల్ అధికారి



వెల్దుర్తి(తూప్రాన్): శేరివాడలోని ప్రాథమిక పాఠశాలను నోడల్ అధికారి సాంబయ్యతోపాటు ఎంఈఓ నీలకంఠం పరిశీలించారు. ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేయాలని సూచనలు చేశారు. హెచ్ఎం వెంకటేశం, ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

◆ అధికారికి ఫిర్యాదు

నర్సాపూర్ రూరల్ : తమ భూములను కాపాడాలని నర్సాపూర్ మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన దళితులు గురువారం ఆర్డీవో కార్యాలయ ప్రతినిధికి వినతి అందజేశారు. పట్టా సర్టిఫికెట్లు పొందిన మాల శాంతమ్మ, పోచమ్మ, మాధవి , లక్ష్మి , మంగమ్మ, మల్లమ్మ, శాంతమ్మ మాట్లాడుతూ మల్పర్తి శివారులో సర్వేనెంబర్ 29/10, 29/11 లో ఏడు కుటుంబాలకు కలిపి ఆరు ఎకరాల భూమి ఇవ్వడంతోపాటు హద్దులు చూపి పట్టా సర్టిఫికెట్లు ఇచ్చారన్నారు. ఇటీవల సంగారెడ్డి జిల్లా చెందిన కొంతమంది ఆ భూమి వారిదంటూ కబ్జా చేస్తున్నారని విమర్శించారు. ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.

◆ పీఎం కిసాన్ ఈకేవైసీకి తుదిగడువు 30వ తేదీ



చినశంకరంపేట(మెదక్): ఇప్పటి వరకు పీఎం కిసన్ ఈకేవైసీ చేయించుకోని రైతులు ఈ నెల 30వ తేదీ లోపు వరకు చేయించుకోవాలని ఏవో లక్ష్మీ ప్రవీణ్ కోరారు. గురువారం మండలంలోని గవ్వలపల్లి గ్రామపంచాయతీ వద్ద రైతులకు పీఎంకిసాన్ ఈకేవైసీ చేశారు. నూతన భూ రిజిస్ట్రేషన్ చేయించుకున్న రైతులు కూడ ఈ నెల 25వ తేదీ వరకు తమ రైతుబంధు దరఖాస్తులు అందించాలని సూచించారు.

◆ అందుబాటులో విత్తనాలు



శివ్వంపేట(నర్సాపూర్): శివ్వంపేట ప్రాథమిక సహకార సంఘంలో అందుబాటులో విత్తనాలు అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్‌రామిరెడ్డి అన్నారు. గురువారం కార్యాలయంలో వడ్ల విత్తనాలను రైతులకు అందజేశారు.